ఓ జిల్లా ఆస్పత్రిలో నేను సెక్రటరీగా పని చేసే రోజులు. ఆ రోజు పట్టణానికి వెనుకబడిన తరగతుల కమీషన్ వారు వస్తున్నారు. ఉద్యోగాలిచ్చేటప్పుడు విధిగా వ్రాయాల్సిన 'రోస్టర్'రిజిస్టర్లను తనిఖీ చేయటానికి వస్తున్నారు.

ఆ కమీషనుని ప్రభుత్వమే నియమించింది. అందులో ప్రభుత్వ పక్షము ప్రతిపక్షాలకు చెందిన అసెంబ్లీ మెంబర్లు సభ్యులుగా వుంటారు. దానికి వెనుకబడిన తరగతికి చెందిన యం.ఎల్.ఏ. అధ్యక్షులు. ఈ రోస్టర్లు వ్రాయటం 1970 నుంచి ప్రారంభమయింది అనుకొంటాను.

ప్రభుత్వం వారు ఇచ్చిన వుత్తరువు ప్రకారం, నూరు ఖాళీలలో, పాతిక బి.సీ.కి చెందాలి. పదునాలుగు ఖాళీలు షెడ్యూలు జాతులకు, నాలుగు ఖాళీలు షెడ్యూలు తెగలకు ఇవ్వాలి. మిగతా ఖాళీలు అన్నీ బహిరంగ పోటీలో నింపబడతాయి. ఒక కార్యాలయంలో నాలుగు వుద్యోగాలుంటే మొదటిది బహిరంగ పోటీలో వచ్చిన అభ్యర్థులనుంచి, రెండవదీ నిమ్న జాతుల వారి నుంచి, మూడవది బహిరంగ పోటీ నుంచి వచ్చిన అభ్యర్థుల నుంచి, నాల్గవది వెనుకబడిన తరగతులనుంచి వచ్చిన అభ్యర్థుల నుంచీ నింపాలి.

ప్రభుత్వ అధికారులు ఈ రొటేషనును సరిగా అమలు చేస్తున్నారా లేదా అని తనిఖీ చేయడానికి బీ.సీ. కమీషనును నియమించింది ప్రభుత్వం.


ప్రతి ఉద్యోగానికి ఒక ప్రత్యేక రిజిస్టరు తెరవాలి. ఇంటర్వ్యూ చేసి ఉద్యోగం ఇచ్చినప్పుడల్లా, రొటేషను ప్రకారం ఆ వుద్యోగం ఎవరి కివ్వవలసి వుందీ, ఎవరికి ఇచ్చిందీ, వారి పేర్లు, కులము, వుద్యోగ మిచ్చిన తేదీ, చేరిన తేదీ మొదలైన వన్నీ దానిలోనే నమోదు చెయ్యాలి.

ఆ రిజిస్టరులో ఉద్యోగం ఇచ్చిన ఆఫీసరు సంతకం పెట్టాలి. ఈ జీ.వో వచ్చి పది సంవత్సరాలయింది. మాకు న్యాయంగా రావాల్సిన కోటా మాకు రావటం లేదని కొన్ని బి.సి. సంఘాలు ఆందోళన లేవదీసిన మీదట ప్రభుత్వం ఈ బీ.సీ. కమీషన్‌ను నియమించింది.

వారు ముందే తేదీలు నిర్ణయించుకొని ప్రతి జిల్లా పర్యటన చేసి జిల్లాలోని వివిధ శాఖల కార్యాలయాలలోని రోస్టర్లను తనిఖీ చేసి ప్రభుత్వానికి తమ నివేదిక పంపుతుంది. ఆ కమీషను ముందు అందరు జిల్లా అధికారులు తప్పని సరిగా హాజరు కావాలి.

ఈ పేరాలు మీరు చదివితే కథ బాగా బోధ పడ్తుంది.

చదవకపోయినా బోధ పడుతుంది.




ఆ కమీషను వచ్చేనాటికి పాత సూపర్నెంటు గారు మారిపోయారు. క్రొత్త సూపర్నెంటు వచ్చారు. న్యాయానికి కమీషను ముందు సూపర్నెంటుగారు హాజరు కావాలి. కానీ ఆయన అర్జంటు పనిమీద వెళుతూ ఆ కమీషను ముందు ఆ 'రోస్టర్లు' చూపించే భారం నామీద వుంచి వెళ్ళారు. నేను ముందుగానే రోస్టర్లు తనిఖీ చేసాను సరిగా వ్రాశారా లేదా అని. చాలా వరకు పకడ్బందీగా వున్నాయి.

ఆస్పత్రిలో మొదటి నుంచి 'బార్బర్' (క్షౌరక పదవి) పదవీ లేదు. దాని అవసరం ఎంతైనా వుంది అంటూ ప్రభుత్వానికి చాలాసార్లు నివేదికలు పంపటంతో ఓ శుభముహూర్తాన ఆ పోస్టును 'శాంక్షన్' చేసారు. ఆ పదవిలో బ్రహ్మయ్యను సూపరెంటుగారు నియమించారు. అది పాత సూపరెంటుగారి హయాంలో నేను ఆస్పత్రిలో సెక్రటరీగా చేరక ముందు జరిగింది. బ్రహ్మయ్య క్షౌరకవృత్తికి చెందినవాడు కాదు. వెనుకబడిన తరగతిలో మరేదో కులానికి చెందిన వాడు. అతనికి క్షౌరం చేయటం రాదు. అంటే రోగులకు తల గొరగటంకానీ, గెడ్డం చెయ్యటం కానీ రానివాడు. మరి అతన్ని ఆపోస్టుకు ఎందుకు నియమించినట్లు? దానికి కొంచెం పూర్వ కథ వుంది.

బ్రహ్మయ్య తల్లిదండ్రులు ఎప్పుడో ఈ లోకంలో అతని ఖర్మానికి అతన్ని వదిలి వెళ్ళి పోయారు. అప్పడతనికి పద్దెనిమిదేళ్ళట. అతనికో మేనమామ వుంటే దయ తలచి ఇంట్లో ఆ పనీ, ఈ పనీ చేయించుకుంటూ ఇంత అన్నం పడేసేవాడు. బ్రహ్మయ్యకు మొదటి నుంచీ చదువు అబ్బలేదు. చిల్లర మల్లరగా తిరిగేవాడు. బ్రహ్మయ్య మేనమామ వుండేది ఆస్పత్రి వుండే పట్టణానికి పది మైళ్ల దూరంలో వుండే ఓ చిన్న పల్లెటూరు.

ఓసారి బ్రహ్మయ్యకు విపరీతంగా కడుపు నెప్పి వచ్చింది. తట్టుకో లేక బొంగరాలు తిరిగాడు. మేనమామ వాడి అవస్థ పడలేక పట్టణానికి వచ్చి ఆస్పత్రిలో చేర్పించి తన దారిన తను పోయాడు. ఆస్పత్రి డాక్టర్లు బ్రహ్మయ్యను పరీక్ష చేసి 'అపెండిసైటిస్' అని కనుక్కొని వెంటనే ఆపరేషన్ చేసారు.

కడుపునొప్పి బాధ అయితే తగ్గింది కాని అపరేషను కోత బాధ చాలా రోజులకు గానీ తగ్గలేదు. ఆస్పత్రి వాళ్లిచ్చే పాలూ, రొట్టెతోనే బ్రహ్మయ్యకు గడిచి పోయేది. మెల్లగా పక్కమీద పడుకొనే ఆస్పత్రి నర్సులతో, వార్డు బాయిలతో నౌకర్లతో పరిచయం చేసుకొన్నాడు. నర్సులను మంచి చేసుకొని ఆస్పత్రి రోగిగానే ఓ నెల రోజులు దొర్లించాడు. తరువాత ఆస్పత్రి సూపరెంటుగారింటికి వెళ్లి ఇంటిపనులు చేస్తూ ఆయన కళ్లల్లో పడ్డాడు. వొళ్ళుదాచుకోకుండా వారింట్లో చాకిరీ చేసాడు. కూరగాయలు తేవటం, బజారు నుంచి ఆ సరుకూ, ఈ సరుకూ తేవటం, పిల్లల్ని ఆడించటం, ఇట్లాంటి పనులంటే బ్రహ్మయ్యకు కొట్టిన పిండే అయింది. అమ్మగారి అనుగ్రహం త్వరలోనే సంపాదించాడు. తరవాత ఆస్పత్రిలో తనకేదన్నా చిన్న వుద్యోగం ఇప్పించి, తన్నో ఇంటివాణ్ణి చేసి పుణ్యం కట్టుకో మన్నాడు అమ్మగారినీ, అయ్య గారినీ. సూపరెంటుగారు వాడి పనికి మెచ్చారు.'బీద వెధవ! దిక్కు లేనీ పక్షి!'అని వీడికేదన్నా మార్గం చూపించాలి అనే దృక్పథంలో వున్నారు.

అదిగో అప్పుడు శాంక్షను అయింది, ఆస్పత్రిలో 'బార్బరు' పోస్టు సూపరెంటుగారికి ఆలోచన పోయింది ఆ వుద్యోగం వీడికిప్పిస్తే..? ఎలా...?

# బార్బర్ బ్రహ్మయ్య

శ్రీరాగి

వీడు నాయీ బ్రాహ్మడు కాడే!పోనీ క్షౌరం చెయ్యటం కూడా వీడికి రాదే. ఎలా? ఆ మాటే వాడితో అన్నారుట!

''ఏంరా ఆస్పత్రిలో చూస్తే తోటీ పోస్టుగాని, వాటరుమన్ గాని, వాచ్‌మన్ గాని, జమాను పోస్టుగాని ఖాళీ రాలేదు. నువ్వేమో ఉద్యోగమో ఉద్యోగమో అంటున్నావు. ఎలా మరి?'' అని.

''అయ్యన్నీ నాకేం తెలుస్తది దొరా? తమరే యేదోటి చెయ్యాల...'' నీళ్లు నములుతూ చేతులు కట్టుకొని నిల్చొన్నాడు బ్రహ్మయ్య.

''బార్బరు పోస్టు ఒక టి కొత్తగా ఇచ్చారు ఆస్పత్రికి. మరి నీకు క్షౌరం చెయ్యటం వచ్చుట్రా!'' అన్నారు సూపరెంటుగారు.

''క్షౌరం ఎవరికి చెయ్యాలి బాబూ.''

''ఎవరికేమిటిరా. ఆపరేషను కేసులన్నిటికీ, హైడ్రో ఆపరేషన్లకి, బుడ్డ కేసులకీ, గిలక (హెర్నియా) కేసులకి, పొట్ట ఆపరేషన్లకి చెయ్యద్దూ.''

''దాన్దేముంది దొరా.? మనమంతా గెడ్డం చేసు కోటంలేదొరాఅలాగే చిటికెలో నేర్చుకొని చేసేస్తాను.''

''బాగానే వుంది. అప్పుడప్పుడు బీద రోగులకి తల పెరిగి పోతే తల క్షౌరం కూడా చెయ్యాల్సుంటుంది. చేస్తావా?''

''మీదయుండాలిగాని అదేం బ్రహ్మ విద్యా దొరా? నా తిప్పలు నేను పడతాను–మీరుద్యోగానికి ఆర్డరిప్పించండి అంటూ ప్రాధేయ పడ్డాడు బ్రహ్మయ్య.

''మరి ఎంప్లాయ్‌మెంటు ఆఫీసులో రిజిస్టరు చేయించావా?' అడిగారు దొరగారు.

'ఎప్పుడో చేయించాను దొరా....'

''సరే మిగతా విషయాలు నేను చూసుకుంటాను. నువు నిశ్చింతగా వుండు...' అంటూ భరోసా ఇచ్చారు సూపరెంటు గారు.

'తమరి ఋణం వేల జన్మలకు గూడా తీర్చుకోలేను దొరా!' అంటూ బ్రహ్మయ్య సూపరెంటుగారి కాళ్లమీద సాష్టాంగ పడ్డాడు.

'అరే...లే!లే' అంటూ కంగారుగా వాణ్ణి లేవనెత్తారు.




ఎంప్లాయ్‌మెంటు ఆఫీసుకు రిక్విషను వెళ్లింది బార్బరు పోస్టుకు అభ్యర్థులు కావాలి అని.... ముందుగానే సూపరెంటు గారు ఎంప్లాయ్‌మెంటు ఆఫీసర్‌గారికి ఫోన్‌లో చెప్పారు పంపే అభ్యర్థుల జాబితాలో బ్రహ్మయ్య పేరు వుండేటట్లు చూడమనీ...పాపం ఆయన ఎలా కాదంటాడు? తమ కుటుంబానికి మందూ మాకూ ఇచ్చి ఆలనా, పాలనా చూసేది సూపరెంటుగారే....మరి.

ఎంతో మంది క్షౌరక వృత్తిలో అనుభవజ్ఞులతోపాటు బ్రహ్మయ్యకూడా ఇంటర్వ్యూకు వచ్చాడు. ఇక చెప్పేదేముంది..బ్రహ్మయ్య ఇంటర్వ్యూలో ఎన్నుకోబడ్డాడు..వుద్యోగంలో చేరాడు.

అప్పుడు తెలిసింది ఇతర అభ్యర్థులకి బ్రహ్మయ్య నాయీ బ్రాహ్మణ కుటుంబానికి చెందినవాడుకాదనీ, క్షౌరవృత్తిలో అనుభవం లేదనీ .... ఎంప్లాయ్‌మెంటు ఆఫీసర్ మీద 'నాయీ బ్రాహ్మణ సంఘం' పెద్దదాడి చేసింది...ఆఫీసులో పెద్ద గలాభా చేసింది..ఆఫీసరు గారు చెప్పింది ఇదీ.

'అయ్యా. ప్రభుత్వం వారి రూల్సు ప్రకారమే అభ్యర్థులను పంపాను.. ఆపోస్టు ఓపెన్ కాంపిటీషన్ అభ్యర్థుల కివ్వాలి. అవృత్తి తెలిసినవాళ్లు ఎవరైనా సరే..బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రు లెవరైనా సరే..దానికి అభ్యర్థిగా పంపవచ్చు. దాని ప్రకార మేమే పేర్లతో పాటు బ్రహ్మయ్య పేరు కూడా పంపాను. నాదేం తప్పులేదు...' అంటూ సమర్థించుకొన్నాడు.

అంతటితో వాళ్లూరుకోలే దు. తమ నాయీ బ్రాహ్మణ సంఘ సభ్యులతో సూ పరెంటు గారిని మాట్లాడించారు.. అయినా అదే చెప్పాడు. ఎంప్లాయ్‌మెంటు ఆఫీసరు చెప్పిందే! ఇక లాభం లేదనుకొని కలెక్టరు గారిని స్వయంగా కలుసుకొని సూపరెంటుగారు తమ క్షౌరకులను అన్యాయం

# నిముషాలలో ఉపశమనాన్నిచ్చే స్పెషలిస్ట్.




## సారిడన్.
## మీ తలనొప్పికి స్పెషలిస్ట్.

సహజమే కదా! మీరు కోరి నమ్మేది ఒక మంచి స్పెషలిస్టును. మీరు బాధలో ఉన్నప్పుడల్లా త్వరగా పనిచేసి, నమ్మకంగా ఉపశమనాన్నిచ్చే శక్తి గల స్పెషలిస్టును.

అచ్చం సారిడన్‌లాంటి స్పెషలిస్టును, అందుకే సారిడన్‌కు మేమిచ్చిన పేరు తలనొప్పి స్పెషలిస్ట్. తలనొప్పి విషయంలో అనుభవశాలియైన ప్రపంచ ప్రసిద్ధ స్పెషలిస్ట్.

**సారిడన్. ఒక మంచి స్పెషలిస్ట్ వంటిది. ఒక్కటి చాలు.**

ఇప్పుడు కొత్త ప్యాక్‌లో




HTA 1124.


చేశారనీ. తమకు రావలసిన ఉద్యోగాన్ని తమ వృత్తిలో అనుభవం లేని ఇతర కులాల వారికిచ్చారనీ మొరపెట్టుకొన్నారు.

నేను సూపరెంటుగారి దగ్గర నుంచి సంజాయిషీ తెప్పించుకొని క్షుణంగా ఈ కేసును విచారించి న్యాయం కలుగచేస్తానని హామీ ఇచ్చాడు కలెక్టరు గారు.

సూపరెంటుగారికి తాఖీదు వచ్చింది ఇతర కులస్థుడైన బ్రహ్మయ్యకు క్షౌరక ఉద్యోగం ఎలా ఇచ్చారు, సంజాయిషీ ఇవ్వవలసిందంటూ.

సూపరెంటు గారు భయపడలేదు.. వణకలేదు..ఇలా సంజాయిషీ ఇచ్చారు.

అయ్యా..ప్రభుత్వం వారి రిజర్వేషను వుత్తర్వుల ప్రకారం ఆక్షౌరక వృత్తి వుద్యోగం ఓపెన్ కాంపిటీషన్ లో వచ్చిన వారికి ఇవ్వవలసింది గాని అచ్చగా అక్షౌరకులకే ఇవ్వవలసింది కాదనీ, ఆక్షౌరక వృత్తినీ ఏ ఇతర కులంవారు కూడా చేపట్టవచ్చుననీ. హైదరాబాద్ లాంటి పట్టణాలలో పాకీవృత్తి ముస్లింలు చేపట్టుతున్నట్లుగా తాపీని గాని. కార్పెంటరు పనిగాని.ముస్లింలు ఇతర కులాలు వారు చేస్తున్న ఈ రోజులలో క్షౌరక వృత్తిని తిండికి లేని వెనుకబడిన జాతికి చెందిన.బ్రహ్మయ్య చేపట్టటంలో ఆశ్చర్యం లేదనీ.హై ఆస్పత్రిలో రోగులకు...ముఖ్యంగా ఆపరేషనప్పుడు మాత్రమే ప్రత్యేకంగా ఈ క్షౌరక పని అవసరమనీ, ఎవరి గడ్డం వారు చేసుకునే ఈ రోజుల్లో బ్రహ్మయ్య రోగులకు క్షౌరక పని చేయటంలో అనుభశాలి అనీ. అదివరకే అతనికి ఆస్పత్రిలో ఆనుభవం వుందనీ.తన దృష్టిలో బ్రహ్మయ్యే తగిన వాడుగా కనిపించటం చేత ఆ వుద్యోగం అతనికి ఇవ్వటమయిందనీ. అతడు ఇతర క్షౌరశాలల్లో ఇతర క్షౌరకులతో పోటీకి రాడనీ.' సూపరెంటుగారు లిఖితపూర్వక సంజాయిషీ ఇవ్వటంతో నాయీ బ్రాహ్మణ సంఘం వాళ్లు అప్పటికి మరో దారి తోచక వూరుకొన్నారు.

ఇది 'బార్బర్ బ్రహ్మయ్య' ఉద్యోగానికి వచ్చిన పూర్వ కథ.. అతను ఉద్యోగంలో చేరి రెండు సంవత్సరాలు కావస్తున్నది. తప్పని సరిగా బ్రహ్మయ్య క్షౌరవృత్తి నేర్చుకొన్నాడు.. అతని పాలిట పడ్డ రోగుల విషయం మనకెందుకులెండి. వాళ్లబాధలు వాళ్లుపడతారు. అక్కడక్కడ గంట్లు పడితే వెంటనే 'డెట్టాల్ పట్టించేవాడు బ్రహ్మయ్య..అనుభవజ్ఞులైన సర్జన్లు మాత్రం బ్రహ్మయ్య పని తనానికి విసుక్కొనేవారు.. కాని వాడు సూపరెంటుగారి ఆశ్రితులలో చేరిన వాడవడం చేత పైకి ఏమీ అనేవాళ్లు కారు.

బ్రహ్మయ్య రాను రాను క్షౌరక వృత్తిలో ప్రావీణ్యం సంపాదించాడు.. కొద్దో..గొప్పో..డబ్బు సంపాదన కూడా మొదలు పెట్టే ను.. పనిలేనప్పుడు వార్డు వెంబడి బడి జుట్టు ఎవరు పెంచుకొన్నారా అని తనిఖీ చేసేవాడు.. ఏ పల్లెటూరి అమాయకుడో దొరికాడనుకోండి....ఇక చూసుకోండి బ్రహ్మయ్య గారి తడాఖా!

"ఏమయ్యా... ఏవూరయ్యా.. ఏందదీ.. జుట్టు అలా పెంచేశావేమిటి నల్లమల్లా అడవుల్లాగా... రా రా కూర్చో.. నున్నగా క్షౌరం చేస్తా. ఏం క్రాపు కావాలా ,,... ఓయబ్బో పల్లెటూరు వాడివి అయినా బస్తీ షోకులు కావాలేం? (నవ్వుతూ) పోనీలే. నీ సరదా ఎందుకు కాదనాలి.. కూర్చో.. కూర్చో.. డబ్బులు లేవంటున్నావా? ఇదిగో నా దగ్గర కబుర్లు చెప్పాక.. క్షౌరశాలలో మూడు రూపాయలు ముచ్చటగా ఇయ్యావు? అంతొద్దులే నాకు,దాంట్లో సగం ఇయ్యి. ఊఁరామరి.. ఇంకా చాలా మందికి చెయ్యాలి నేను..." అంటూ పాపం వాడు వద్దు మొఱ్ఱో అన్నా వదిలిపెట్టకుండా వాడికి బోడి గుండో. వంకర టింకరల క్రాపో చేసి వాడి జేబులో వున్నది కాస్తా ఊడ్చుకొనేవాడు. ఇలా బ్రహ్మయ్య పైసంపాదన మొదలెట్టాడు.

'B.C.' కమీషను సభ్యులు జిల్లా పరిషత్తు హాలుకు ఆ రోజే వస్తారు. జిల్లాలోని కార్యాలయాలలోని అధికార్లు అప్పాయింటుమెంటు రోస్టర్లతో వాళ్ళముందు హాజరు కావాలి.

నేను మా ఆఫీసు అప్పరు డివిజను గుమాస్తాతో రిజిస్టర్లు తీసుకొని జిల్లా పరిషత్ హాలులో హాజరుగా కూర్చొన్నాను. కలెక్టరుగారు వచ్చి B.C. కమీషను సభ్యులను అధికార్లకు పరిచయం చేసి కొన్ని పరిచయ వాక్యాలు

చెప్పి, వేరే అర్జంటు పనిమీద వెళ్ళారు.

ఆ కమీషను సభ్యులకధ్యక్షుడు వీరాస్వామిగారు. ఆయన బొద్దుగా నల్లటిమీసాలతో, నల్లగా, దృఢంగా వున్నాడు. ధోవతీ, చొక్కా, ఉత్తరీయం ఆయన దుస్తులు. ఎక్కువగా రోస్టర్లు ఆయనే తనిఖీ చేసాడు. తప్పులు చేసిన వాళ్ళని ఘాటుగా చివాట్లు పెడుతున్నాడు.. "మీరు చేసిన అవకతవకల మూలంగానే మా వాళ్ళు మాకు ఉద్యోగాలు రావటంలేదో అని గోలెడుతున్నారు. ప్రభుత్వంవారు దయతలచి 25% వుద్యోగాలు మా కులం వాళ్ళకి ఇయ్యమని జీ.వో. ఇచ్చారు.. దేవుడు వరమిచ్చినా పూజారి ఇవ్వడన్నట్లు మధ్యలో మీరు మా వాళ్ళని అన్యాయం చేస్తే ఎలాగండీ? అలా జరిగిన అన్యాయాల మీద ప్రభుత్వం వారికి రిపోర్టు ఇవ్వటానికే మా కమీషను వచ్చింది.." అంటూ అధికార్లను అదరగొడుతున్నాడు.

ఈలోగా కొంతమంది వ్యక్తులు.. వాళ్ళే నాయీ బ్రాహ్మణ సంఘం వాళ్ళు అని మా యూడీసీ వువాచ.. వచ్చి నేరుగా అధ్యక్షుల వారిని కలుసుకొని ఓ విజ్ఞాపన పత్రం ఇచ్చారు. అధ్యక్షుల వారు దానిని ఒకమారు చదివి "మీరు వెళ్ళండి.. రోస్టర్లు చూసి ఏదన్నా అన్యాయం జరిగితే తప్పకుండా ప్రభుత్వానికి రిపోర్టు పంపి మీకు న్యాయం జరిగేటట్టు చూస్తాను" అన్నాడు.

మా ఆఫీసు వంతు వచ్చేసరికి సాయంకాలం నాలుగు గంటలయింది. మధ్యాహ్నం 1½ గంటలకు మేమంతా ఇళ్ళకు వెళ్ళి తిరిగి మూడు గంటలకల్లా జిల్లా పరిషత్తు హాలులో హాజరైనాము. మా ఆఫీసు పేరు పిలవగానే నేను లేచి B.C. కమీషను అధ్యక్షులైన వీరాస్వామిగారి దగ్గరకు వెళ్ళి నమస్కారం చేసి ఎదురు కుర్చీలో కూర్చొన్నాను...., ఆయన కూర్చొమన్న తర్వాతనే లెండి..

"మీరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి నుంచి వస్తున్నారా?" అడిగారు వీరాస్వామిగారు.

"అవునండీ!" అన్నాను.

"సూపరెంటుగారు రాలేదేం?"

"వారు ఏదో అర్జంటు పనిమీద హైదరాబాదు వెళ్ళి మీ ముందు హాజరు కమ్మని నన్ను పంపారండీ!" వినయంగా అన్నాను.. ఎందుకంటే ఆయన ప్రజా నాయకుడు. ఒక కమీషనుకు అధ్యక్షులుగా పనిమీద వచ్చారు. ఆయనతో వినయంగా, నమ్రతగా ప్రవర్తించడంమంచిదని నాకు తోచింది.

"బావుందండీ! అధికారులు ఏదో వంక పెట్టి మా ముందుకు రాకుండా తప్పించుకొంటారు" అంటూ ఆయన ఓ విసురు విసిరాడు.

"సరే! మీ డెజిగ్నేషన్ ఏమిటి?"

"లే సెక్రటరీ అంటారండీ!"

"ఇదేందయ్యా క్రొత్త మాటలాగుంది.. లేడీ సెక్రటరీ కాదు గద!" అంటూ చిరునవ్వు నవ్వుతూ ఇతర సభ్యుల వంక చూసాడు.. వాళ్ళు కూడా చిన్నగా నవ్వారు.

"అది అంతేనండీ.. లే [Lay] అంటే నాన్ టెక్నికల్ అని అర్థమండీ.. సూపరెంటుగారు వాళ్ళు డాక్టర్లు గదండీ.. అందుకని ఇలా పేరు పెట్టారండీ!" అన్నా.

"సరే! బాగుంది.. రోస్టర్లు తెచ్చారా? ఏవీ?" అన్నాడు వీరాసామిగారు.

"ఇవిగోనండీ!" అంటూ రోస్టర్లన్నీ ఆయన ముందు పెట్టాను. అవి ఇరవై దాకా వున్నాయి. ఆయన రోస్టర్లు తిరగేస్తున్నాడు.

అప్పుడు పక్క పి.ఏ.గారు అందించాడు..

"ఇందాక నాయీ బ్రాహ్మణ సంఘంవారు ఇచ్చిన మెమొరాండంలో ఈ ఆసుపత్రిలో పనిచేస్తున్న బార్బరు బ్రహ్మయ్యను గురించేనండీ వ్రాసింది.." అంటూ ఆ కాగితం ఆయనకు అందించాడు.

వీరాస్వామిగారు దాన్నోసారి కిందా పైనా చూసారు.

"ఏమయ్యా.. మీ ఆస్పత్రిలో 'బార్బర్ ఉద్యోగానికి వేరే కులస్థుణ్ణి ఎలా వేసారయ్యా.. ఇదంతా గందరగోళంగా వుందే... ఏదీ ఆ రోస్టరు తియ్యండి.." అన్నారు వీరాస్వామిగారు.

రోస్టరు అందించాను. దానిలో 'బార్బరు' పోస్టుకు ౩౦ లో 'B.C.'

# బుజ్జి బాధ



నాకూ వున్నాడు ఒక తమ్ముడు
పేరు బుడుగు, అల్లరికి పిడుగు
నేను స్కూలు నుంచి రాగానే గుమ్మం దగ్గర
రెడీ
చాక్లెట్టో, పిప్పరమెంటో, బిస్కట్ ముక్కో-
ఏదో ఒకటి ఇస్తాడు చేసినట్టు గారడీ
చదువుకుంటానంటే కనపడవు పుస్తకాలు
హోం వర్కు బుక్కునిండా పెన్సిలు గీతలు
ఇవి చూసి ప్రతిరోజు స్కూల్లో టీచరు తిట్లు
తమ్ముడు ఏడిస్తే అమ్మ నాకు పెడుతుంది
చీవాట్లు
నాన్నతో చెబితే నవ్వులు, బుడుగుకి ముద్దులు
ఎవరితో చెప్పకోను నా ఈ బాధ
అన్నకి తమ్ముడుగా పుడితే -ఎంత సరదా!

— కె.యల్.ప్రసాద్

కులానికి సంబంధించిన బ్రహ్మయ్యను నియమించినట్లు వుంది.

"ఏమయ్యా బ్రహ్మయ్యా నాయీ బ్రాహ్మణుడేనా?" అడిగాగు అధ్యక్షులవారు.

ఆ ఫైలంతా అదివరకే నేను చూసి ఆకళింపు చేసుకొని వుండడం చేత వెంటనే చెప్పాను

"కాదండీ!" అని.

"మరి ఆకులం కాని వాడికి, క్షౌరం చేయటం రాని వాడికి ఆ వుద్యోగం ఎలా ఇచ్చారయ్యా."

దొంగలు దొరికా రనే వుద్దేశంతో వీరాస్వామి గారు ప్రశ్నించారు.

"అయ్యా...ఆపదవి ఓపెన్ కాంపిటీషనుకు చెందిందండీ..ఎవరికన్నా ఇవ్వచ్చండీ.."

"అది సరేనయ్యా..మరి అతడికి గొరగటం వచ్చా అని!" అధ్యక్షుల వారి కంఠ ధ్వని కొంచెం మొరటుగా వుంది..

"రాకపోతే ఎలా ఇస్తారండీ?"

"మరి నాయీ సంఘంవాళ్లు తమ వృత్తి వాళ్ళకి ఆ బార్బర్ పోస్టు ఇయ్యకుండా వేరేవాళ్లకిచ్చేనట్లు, తమకి న్యాయం జరిగేటట్లు చూడాల్సిందని నాకు అర్జీ ఇచ్చారయ్యా...మీ సంజాయిషీ ఏమిటి?"

"అయ్యా..అతన్ని అపాయింటు చేసినప్పుడు నేను లేను..ఆ సూపరెంటుగారు కూడా మారిపోయారు..దానికి సంబంధించిన ఫైలు మీరు చూస్తానంటే తెప్పిస్తాను.." అన్నా.

"సరే ఓ పని చెయ్యండి..ఆఫైలును మీ గుమాస్తా చేత పంపించి. ఆ బ్రహ్మయ్యను కూడా మా బంగళాదగ్గర ఏడుగంటలకు హాజరుకమ్మనండి..మేము అతన్ని పరీక్ష చేయాలి..ఇదేదో పెద్ద కుంభకోణంలా వుంది..".

"సరేనండీ!" అంటూ అధ్యక్షులవారి దగ్గర సెలవు తీసుకొని మా గుమాస్తాతో బయటకు వచ్చాను.

యూ.డీ.సీతో ఆస్పత్రికి వెళ్లి బ్రహ్మయ్య కోసం కబురుచేసి రప్పించి.

**B.C.** కమీషను అధ్యక్షులవారు తనని బంగళాలో కలుసుకోమన్నట్లు చెప్పాను..యు.డీ.సికి బ్రహ్మయ్య అపాయింటు మెంటు ఫైలు ఇచ్చి బంగళాదగ్గర హాజరు కమ్మన్నాను..

పాపం బ్రహ్మయ్యకీ వుద్యోగం ఏ ముహూర్తాన ఇచ్చారోకాని నాయీ బ్రాహ్మణ సంఘం దెబ్బకు తట్టుకోలేకపోతున్నాడు. 'ఎందుకు రమ్మన్నట్లు తనని అధ్యక్షుల వారు? అంటూ ఆలోచించి బ్రహ్మయ్య ఎందుకైనా మంచిదని తన అంబులపొదితో సహా బంగళా ముందు హాజరైనాడు..అక్కడ జరిగిన విశేషాలు ఇలా వున్నాయి..

యూ.డీ.సీ. బంగళాకు వెళుతూనే..వరండాలో అధ్యక్షుల వారు పడక కుర్చీలో విలాసంగా కూర్చొని సిగరెట్టు తాగుతూ తోటి మెంబర్లతో కబుర్లు చెపుతున్నాడు నవ్వుతూ..అధ్యక్షుల వారికి ఫైలందించాడు..

పంచలోనిల్చొని..చంకలో మంగలిపొదితో..బ్రహ్మయ్య అధ్యక్షుల వారికీ ఆయన మిత్రులకు నమస్కారాలు చేసాడు.

యూ.డీ.సీ. వీరాస్వామిగారికి బ్రహ్మయ్యను చూపించి "ఇతన్నేనండీ 'బార్బర్ పోస్టులో అపాయింటు చేసింది" అంటూ చెప్పాడు..

బ్రహ్మయ్యను చూసి వీరాస్వామిగారు తల వూపారు.. బ్రహ్మయ్య సన్నగా, పొడుగ్గా, సమ్మరు క్రాపుతో చిన్న మీసాల కట్టుతో వుంటాడు.

"ఏమోయ్ నీకేనా ఈ ఆసుపత్రిలో బార్బర్ వుద్యోగం ఇచ్చింది" అన్నాడు వీరాస్వామిగారు బ్రహ్మయ్య వంక చూసి

"అవును దొరా! తమకు వేయిదండాలు..నా వుద్యోగం ఖాయం చేయించండి!" అంటూ రెండు చేతులెత్తి దండం పెట్టాడు.

"అది సరేనోయి..నీకులమేమిటి?" అధ్యక్షులవారు అడిగాడు.

ఫలానా అని బ్రహ్మయ్య చెప్పి "నేనూ వెనకబడిన కులానికి చెందినవాడినేనండి..."

"కావచ్చయ్యా.. నాయీ బ్రాహ్మణ కులం కాదు గదా..ఈవుద్యోగం ఆ కులానికే ఇయ్యాలి..వాళ్లంతా అదేగోలెడుతున్నారు..."

"కూటికోసం కోటి విద్యలన్నారు..నేను నాయీ బ్రాహ్మణ కులానికి చెందకపోయినా క్షౌరం చేయటం నేర్చుకొన్నానండీ..క్రాపూ గడ్డం బాగా చేస్తానండీ..పని లోపం తక్కువ లేదండీ..సూపరెంటు దొరగారిని కాళ్లా వేళ్లా బడితే ఈవుద్యోగం నా మొఖాన కొట్టారండీ..." బ్రహ్మయ్య దీనంగా చెప్పుకొన్నాడు...

"దొరగారి కేమన్నా బహుమానం ఇచ్చావేంటి? వృత్తి కులం వాళ్లనొదిలి ఈ వుద్యోగం నీకిచ్చారు.." నవ్వుతూ అంటిూడు **B.C.** కమీషను అధ్యక్షులవారు..

"రామ...రామ...ఆయనకు నేనివ్వటమేమిటండీ..ఆరినేదన్నా అంటే నా కళ్లు పోతాయ ండీ..మీ పేరు చెప్పకొని బతుకుతాను... నావుద్యోగం నా కిప్పించండి దొరా..." మొర పెట్టుకొన్నాడు బ్రహ్మయ్య.

"మరి నాకు గడ్డం చేస్తావా...." అనుమానంగా బ్రహ్మయ్యను అడిగారు అధ్యక్షులవారు... అతన్ని పరీక్ష చెయాలనే వుద్దేశ్యంతో.

"అంతకన్నానా ధొరా..ఈ స్టూలు మీద కూర్చోండి..క్షణాలమీద నున్నగా గీకేస్తాను...." అంటూ బ్రహ్మయ్య తన పెట్టె తెరిచాడు.. కత్తులు కటారులు బయటికి తీసాడు.

అధ్యక్షుల వారు భయపడిపోయారు.'వీడికి కళ్లు మూసుకొని గడ్డం అప్పగిస్తే అది చెట్లకుండా వుండేనా... నెత్తురు ధారలు ప్రవహించవూ?' వెంటనే ప్లేటు మార్చి పక్కనున్న సభ్యుడితో "అప్పయ్యగారూ.. మీ గడ్డం బాగా మాసిపోయింది... మీరు కూర్చోండి.. బ్రహ్మయ్య గడ్డం చేస్తాడు.." అన్నాడు నవ్వుతూ.

అప్పయ్యగారు అంత తెలివి తక్కువ వాడేం కాదు... అధ్యక్షుల వారు ఎందుకు తప్పించుకుంటున్నారో క్షణంలో కనుక్కొన్నాడు.

"నా కొద్దు లెండి.. పాపం వెంకయ్య గారికి తలా, గడ్డం రెండూ


ఎస్.ఎస్.సి. పరీక్షలలో వరుసగా 15 సం॥లు (1972-86) 100% ఫలితములు!
90% నుండి 100% వరకు ప్రథమశ్రేణి పొందిన విద్యాసంస్థ!

విశ్వభారతి విద్యానికేతన్
(తెలుగు మీడియం)
స్థాపితం: 1968
బోధన:- నర్సరీ నుండి ఎస్.ఎస్.సి. వరకు

గుడివాడ - 1
(కృష్ణాజిల్లా)
ఫోన్స్: 724 & 714.

విశ్వభారతి పబ్లిక్ స్కూలు
(ఇంగ్లీషు మీడియం)
స్థాపితం: 1984.
బోధన:- L.K.G. నుండి VI CLASS
(N.C.E.R.T. సిలబస్)

బాలబాలికలకు - తల్లిదండ్రులను మరపించు ప్రేమతో.. రమణీయ వాతావరణములో..
19 సం॥లనుండి నడపబడుచున్న "అమరావతి హాస్టల్"

బాలాజీ.ఎస్.
RADHIKA..

వ్యవస్థాపకులు: పొట్లూరి శ్రీమన్నారాయణ
అడ్మిషన్లు: జూన్ నెల
ప్రిన్సిపాల్: పొట్లూరి రఘుబాబు బి.ఇ.
రూ. 25/- ఎమ్.ఓ. చేసిన - సావనీరు, ప్రాస్పెక్టస్ పంపబడును!



హైదరాబాద్ త్యాగరాయ సదనంలో సాహితీ సాంస్కృతిక సంస్థ విజ్ఞాన దీపిక వార్షికోత్సవంలో భాగంగా కూచిపూడి నర్తకి జొన్నలగడ్డ అనూరాధకు 'నాట్య కౌముది' బిరుదు ప్రదానం చేసిన డాక్టర్ నటరాజ రామకృష్ణ.

పెరిగాయి.. వారికి చెయ్యమనండి.." అంటూ నవ్వుతూ వెంకయ్యగారి వంక చూపించాడు.

"రండి దొరా:. ! " అంటూ బ్రహ్మయ్య వెంకయ్య గారిని స్టూలుమీదకు ఆహ్వానించాడు కత్తికి పదును పెడుతూ.

"బాబోయ్ నీ క్షౌరం వద్దు.. తిరుపతి క్షౌరం చేస్తావేమో రేపు అందరికీ గంట్లు పడ్డ గెడ్డమూ, తలా ఎట్లా చూపించేది! " అంటూ గావు కేక పెట్టాడు.

అధ్యక్షుల వారు, అప్పయ్యగారు అది చూసిన వారు మిగతా స్నేహితులవంక తిరిగి "మీలో ఎవరన్నా ఈయన చేత క్షవరం చేయించుకొంటారా?" అంటూ అధ్యక్షుల వారు వాళ్లని పేరు పేరునా పలకరించారు..

బ్రహ్మయ్యనూ, అతని ఆకారాన్నీ, అతని చేతిలో కత్తి, కటారులు చూసి కమీషను సభ్యులందరూ 'మాకు క్షవరం వద్దంటే వద్దు' అన్నారు.

అధ్యక్షుల వారు బ్రహ్మయ్య వంక నవ్వుతూ చూసారు.

" బ్రహ్మయ్య! నీ చేత క్షౌరం చేయించుకోవటానికి మా వాళ్లెవరికీ ధైర్యం చాలడం లేదయా" అన్నాడు.

ఆ మాటలకు బ్రహ్మయ్యలోలోపల సంతోషించాడు. తన క్షౌరం చేయించుకొని బాగా లేదంటే తన పరువేం కావాలి? తన వుద్యోగమేం కావాలి?

"తమ చిత్తం దొరా! తమరు భయపడితే నేనేం చెప్పేది? నా వృత్తి నేను చేసుకొంటున్నాను. అయగారికి నా క్షౌరం బాగో లేదంటూ ఫిర్యాదు చేసిన వారు లేరు. మరినా వుద్యోగం సంగతి దొరా......?"

అంటూ ప్రాధేయపడ్డాడు.

" నీ వుద్యోగానికేం భయం లేదు లేవయ్యా! మేం చూసుకొంటాంలేపో! అంటూ కమీషను అధ్యక్షుల వారు సెలవిచ్చారు.

'బ్రతుకుజీవుడా!' అనుకొంటూ వాళ్లందరికీ దండాలు పెట్టి బ్రహ్మయ్య బయటపడ్డాడు.

మా యూడీ.సీకి బ్రహ్మయ్య ఫైలును ఇచ్చి తిప్పి పపారు.

తరువాత ప్రభుత్వంనుంచి వ్యతిరేకమైన రిపోర్టు రాకపోవటంతో బ్రహ్మయ్యను వుద్యోగంలో ఖాయం చేయక తప్పలేదు. నాయీ బ్రాహ్మణసంఘం వారు ఏమీ చెయ్య లేక వూరుకొన్నారు.

బి.సి అధ్యక్షులవారు బ్రహ్మయ్యను 'క్షౌరక' విద్య రాదు అని ప్రభుత్వానికి రాసి పంపటానికి జంకి వుంటారు. ఎందుకంటే అవకాశం వచ్చినా తను అతన్ని స్వయంగా పరీక్షింప లేకపోబట్టి

ఈ కథ జ్ఞాపకం వచ్చినప్పుడల్లా 'హాట్సు ఆఫ్ టు బార్బర్ బ్రహ్మయ్య!'అనుకొంటూ నవ్వుకొంటాను.


క్రొత్త ఢిల్లీలో ఆంధ్రుల కొరకు
ఆంధ్రులచే నడుపబడుతున్న సంస్థ!

RAO TRAVELS [REGD]
[AN EX-IAF ENTERPRISE]
NO,17. BASANT ENCLAVE MARKET, VASANT VIHAR
NEW DELHI-57 Ph:609889,605379,607166

ఢిల్లీ, ఆగ్రా, హరిద్వార్, ఋషికేశ్, బదరీనాథ్, కేదార్‌నాథ్, కాశ్మీర్, శ్రీనగర్, జైపూర్, ముస్సోరి, కాశీ మొదలగు ప్రదేశాలు దర్శించండి!

* ఢిల్లీనుండి డీలక్స్ వీడియో కోచ్‌లో మీ విహారయాత్ర ప్రారంభించబడును. ఢిల్లీ వరకు మీ రైలు ప్రయాణం ఏర్పాటు చేయబడును.
* మొత్తం టూర్ తెలుగుగైడ్ ఆధ్వర్యంలో నిర్వహించబడును.
* విడి విడిగా లేదా మీ కుటుంబ సమేతంగా మీకు అనుకూలమైన తేదీలలో వసతితో కూడిన ఏర్పాట్లు చేయబడును.
* గ్రూపులు, విద్యార్థులకు తగ్గింపు సౌకర్యం.
* ఇతర ప్రదేశాలనుండి ఏజంట్లుగా ఉండ కోరు వారినుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

విజయవాడ నుండి మీ ఏర్పాట్లకై మా ఆథరైజ్డ్ ఏజెంట్‌ను సంప్రదించండి:

Ph:73209
PILOT TOURS & TRAVELS
HOTEL TILOTHAMA COMPLEX, NEAR APS.R.T.C. BUS-STAND
VIJAYAWADA-520002

TEJA ADS



ప్రభవనామ సంవత్సరం
శుభాకాంక్షలతో
ఏప్రిల్ '87 విడుదలలు!

* వసంతరాత్రి (స్వాతి సీరియల్) చల్లా సుబ్రహ్మణ్యం రూ. 25/-
* జీవనవిహంగం (ఆంధ్రజ్యోతి సీరియల్) హారికిషన్ రూ. 25/-
* దాంపత్యయుద్ధం (ఆంధ్రభూమి సీరియల్) రూ. 30/-
* అక్షర (విజయ సీరియల్) శ్రీ ప్రసాద్ రూ. 18/-

మీ దగ్గరి బుక్‌స్టాల్స్‌లో అడగండి, లేదా నేరుగా పుస్తకం ఖరీదు M.O. చేయండి!

ఫోన్: 74005
నవజ్యోతి పబ్లికేషన్సు
ఏలూరురోడ్, విజయవాడ-520002